క్లుప్తంగా

ప్లీనరీ ఏర్పాట్ల పరిశీలన



ప్లీనరీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని మెట్టుబండలు వద్ద మంగళవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ సిద్దిపేట నియోజకవర్గ స్థాయి ప్లీనరీ, మండల ఆత్మీయ సమ్మేళనానికి భారీ జన సమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. సభాస్థలి వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు స్థానిక నాయకులు చేస్తున్నారు. నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలంతో పాటు నాలుగు మండలాలు, పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు. మొదటగా చిన్నకోడూరులో భారీ జెండా ఆవిష్కరించి అక్కడి నుంచి బైక్ ర్యాలీతో సభాస్థలికి రానున్నారు.

పైపులైన్ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వరూపారాణి తదితరులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని 10వ వార్డులో మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పైపులైన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి స్థానిక కౌన్సిలర్ తుమ్మలపల్లి లీలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, సందుల సురేష్, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, కో–ఆప్షన్ సభ్యురాలు పచ్చిమడ్ల అంజనీదేవి, కమిషనర్ జి.రాజేంద్రకుమార్, ఏఈ శ్రీకాంత్, మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రామరాజు సేవలు అభినందనీయం

గజ్వేల్‌రూరల్: ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ ధార్మిక కార్యక్రమాలు చేపడుతున్న రామకోటి రామరాజు సేవలు అభినందనీయమని గజ్వేల్ ఏసీపీ రమేశ్ పేర్కొన్నారు. భద్రాచలం సీతారాముల కల్యాణంలో వినియోగించిన తలంబ్రాలను సోమవారం గజ్వేల్ పట్టణంలోని రామాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్‌బాబు, ఆలయ కమిటీ సభ్యులు రామచంద్రం, వెంకటేశం, శివకుమార్, మైత్రాములు, వెంకట్, నర్సయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు, కనకచారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకం



ఉత్తర్వులు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

సిద్దిపేటజోన్: సిద్దిపేట జిల్లా పరిషత్ పరిధిలో సోమవారం నలుగురికి కార్యాలయ సహాయకులుగా జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ కారుణ్య నియామక పత్రాలను అందించారు. జెడ్పీ పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు మండలంలో ఖాళీగా ఉన్న చోట పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమేశ్ పాల్గొన్నారు.

వినూత్నంగా ఫేర్‌వెల్ డే



ఆశాజ్యోతి కేంద్రంలో అనంతగిరిపల్లి విద్యార్థులు

వర్గల్(గజ్వేల్): ఫేర్ వెల్ డే అనగానే విద్యార్థుల సందడి, డ్యాన్స్‌లు, పాటలు, సరదా కార్యక్రమాలు చూస్తుంటాం. వర్గల్ మండలం అనంతగిరిపల్లి ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థులు మాత్రం విభిన్నంగా ఆలోచించారు. తాము మరెందరికో ఆదర్శంగా ఉండాలనుకున్నారు. ఉపాధ్యాయుల సలహా తీసుకున్నారు. ప్రజ్ఞాపూర్ ఆశాజ్యోతి కేంద్రం చిన్నారులకు పాదరక్షలు(జత చెప్పులు), నిత్యావసర సరుకులు అందజేయాలని ఆకాంక్షించారు. వారం రోజులుగా తల్లిదండ్రులను, గ్రామంలో తెలిసిన వారి వద్దకు వెళ్లి రూ.5,500 నిధులు పోగేశారు. వాటితో చెప్పులు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. సోమవారం సాయంత్రం పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తుమ్మల స్వామి, నాయకులు యెల్లంకుల కుమార్‌తో కలిసి ప్రజ్ఞాపూర్ కేంద్రంలో చిన్నారులకు వాటిని అందజేశారు. అందరి ప్రశంసలు చూరగొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

వర్గల్(గజ్వేల్): మండలంలోని అంబర్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం వార్షికోత్సవం ఘనంగా జరిగింది. రైమ్స్ పాడుతూ, నృత్యాలు చేస్తూ చిన్నారులు కేరింతలు కొట్టారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి మురిసిపోయారు. అనంతరం చిన్నారులకు గ్రేడింగ్ ఇస్తూ అసెస్‌మెంట్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మొద్దు



దుబ్బాకలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: రైతులకు మద్దతు ధర అందించడం కోసమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, వైస్ చైర్మన్ కాల్వ నరేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, వైస్ చైర్మన్ పద్మయ్య, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, సీనియర్ లీడర్ రొట్టె రాజమౌళి, డైరెక్టర్లు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లింగాల నిర్మల సూచించారు. మండలంలోని 17 గ్రామాల్లో సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సోమవారం జెడ్పీటీసీ కనగండ్ల కవితతో కలిసి ప్రారంభించారు. నిబంధనల మేరకు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. వర్షాలు వచ్చే సూచనలున్నందున ధాన్యం తడవకుండా చూడాలన్నారు. ధాన్యం వేగవంతంగా కొనుగోళ్లు చేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, ఏఓ సంతోష్, వైస్ ఎంపీపీ చెలుకల సబిత, ఏపీఎం నర్సయ్య, సీఈఓ వాసు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కోహెడరూరల్(హుస్నాబాద్): దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు అన్నారు. మండలంలోని శనిగరంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్ జయశ్రీతో కలిసి ఆమె ప్రారంభించారు. ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం విక్రయాలకు సహకరించాలని



బెజ్జంకి(సిద్దిపేట): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత

కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీహరి, మాజీ సర్పంచ్ గాజె శ్రీధర్, ఎంపీటీసీ కొంపల్లి స్వప్న, ఉపసర్పంచ్ దావ శివపర్వతి, భిక్షపతి, తిరుపతి, అబ్దుల్ రహీం, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

గౌరవెల్లిలో రైతులు, బీజేపీ నాయకుల రాస్తారోకో



ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న నాయకులు, రైతులు

అక్కన్నపేట(హుస్నాబాద్): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శరవేగంగా ప్రారంభించాలని నిరసిస్తూ సోమవారం రైతులు, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సుమారుగా 2 గంటల పాటు గౌరవెల్లి గ్రామ ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్, బీజేపీ మండల అధ్యక్షుడు గొల్లపెల్లి వీరాచారి మాట్లాడుతూ.. వరి కోతలు ప్రారంభమై 20 రోజులు కావొస్తున్నా ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదన్నారు. దీంతో రైతులను దళారులు దగాకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా త్వరగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోతే రైతులను ఏకం చేసి ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బైరి శ్రీనివాస్, సదానందం, రాగి శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

బలగం నటులకు సన్మానం



బలగం సినిమా నటులతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం రాత్రి బలగం సినిమాలో నటించిన నటులను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బలగం సినిమాను అద్భుతంగా తీశారని కొనియాడారు. ప్రతి ఇంటిలో రోజు జరిగే సన్నివేశాలు, మానవ సంబంధాలు ఎలా ఉండాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించి ప్రజల మన్ననలు పొందిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వైస్ చైర్‌పర్సన్ అనిత, వజ్రోత్సవాల కమిటీ కన్వీనర్ కొండా లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, హెచ్ఎం బండారి మనీల, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాలను విజయవంతం చేయండి



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత జెండా ఊపి ప్రారంభించారు. వజ్రోత్సవాల వేడుకల వారంరోజుల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద పాటల పోటీలు నిర్వహించారు. సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో బలగం సినిమా నటులు పాల్గొని హైలెట్‌గా నిలిచారు. ఈ సందర్భంగా బలగం టీమ్ సభ్యులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు ఎక్కడ ఉన్నారో తెలియకుండానే వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా పోగుచేసి ఒక్కచోట కలువడం అద్భుతమన్నారు. కోపతాపాలు కలిగి ఉండి, చిన్న చిన్న సమస్యలతో కుటుంబాలు వేరుకావొద్దని, ఉమ్మడి కుటుంబంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వజ్రోత్సవాల కమిటీ కన్వీనర్ కొండా లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నిర్వాహకులు కొత్తపల్లి అశోక్, బూట్ల రాజమల్లయ్య, చింతకింది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దుకాణాల బహిరంగ వేలం రూ.8.18లక్షలు

హుస్నాబాద్: పట్టణంలోని ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ఆవరణలో దుకాణాల ఏర్పాటుకు సోమవారం సీల్డ్ కమ్ బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం బహిరంగ వేలం ద్వారా ఆలయానికి రూ.8.18లక్షలు సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి విశ్వనాథశర్మ వెల్లడించారు. అదేవిధంగా జాతర సందర్భంగా తడక పందిర్లు రూ.35వేలు, విద్యుత్ దీపాలంకరణ రూ.49 వేలు, ఆలయానికి రంగులు వేసేందుకు రూ.28వేలు, పారిశుద్ధ్య నివారణకు రూ.33వేలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సంగారెడ్డి సహాయ కమిషనర్ శివరాజ్, ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ మాజీ చైర్మన్లు పూదరి లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

జగదేవ్‌పూర్(గజ్వేల్): అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి వసంతరావు పరిశీలించారు. తిగుల్ నర్సాపూర్, అంతాయిగూడ, జంగంరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట నష్టంపై నివేదిక తయారు చేసి సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలో ఇటీవల వడగళ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అయినాపూర్, గురువన్నపేట. పోసాన్‌పల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న వరి, మామిడి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజు, శ్రీనివాస్‌గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారం, కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, కొండపాక గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను సోమవారం మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

సిద్దిపేట కలెక్టర్‌పై ఎంపీకి ఫిర్యాదు

కోహెడ(హుస్నాబాద్): సిద్దిపేట జిల్లా కలెక్టర్‌పై మండల బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్‌కి ఫిర్యాదు చేసినట్లు మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం తెలిపారు. సోమవారం కరీంనగర్‌లో వారు ఎంపీని కలిశారు. మండల వ్యాప్తంగా సీసీరోడ్ల నిర్మాణానికి ఎంపీ స్పెషల్ ఈజీఎస్ గ్రాంట్ ద్వారా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సిద్దిపేట కలెక్టర్ ప్రొసీడింగ్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని ఎంపీకి ఫిర్యాదు చేయడంతో స్పందించి కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు పేర్కొన్నారు. త్వరలోనే కోహెడతో పాటుగా హుస్నాబాద్, అక్కనపేట, బెజ్జంకి మండలాలకు సంబంధించిన ప్రొసీడింగ్‌లను ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సయ్య, సతీశ్ ఉన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం

సిద్దిపేటకమాన్: పట్టణంలోని 16వ వార్డులో గల ఎల్లమ్మ ఆలయం సమీపంలో బేడ, బుడగ జంగాలకు 86 మందికి ఇళ్ల పట్టాలు అందజేసినందుకు వార్డు కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటానికి సోమవారం లబ్ధిదారులు క్షీరాభిషేకం నిర్వహించారు. మంత్రి హరీశ్‌రావు కృషితో సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, రాజు, మోతె శ్రీనివాస్, సారయ్య, వానరాసి నాగభూషణం, బేడ బుడగ జంగాల కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో ఆగమాగం

- నేలవాలిన వరిచేలు
- పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



సిద్దిపేట పత్తి మార్కెట్‌లో తడిసిన ధాన్యం

చేర్యాల(సిద్దిపేట): సోమవారం రాత్రి కురిసిన అకాల వడగళ్ల వర్షానికి మండల పరిధిలోని ఆకునూరు, ముస్త్యాల, రాంపూర్, దొమ్మాట, చేర్యాల శివారుల్లో వందల ఎకరాల్లో వరిపంట నేలవాలింది. దీంతో పాటు ఇళ్లపై రేకులు ఎగిరిపోగా, పాత ఇళ్లు కూలిపోయాయి. మామిడి కాయలు రాలిపోయాయి. పట్టణ కేంద్రంలోని 3వ వార్డు పరిధిలోని శ్రీరాం లక్ష్మి ఇంటిపై కప్పు లేచిపోయింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. కోత కోసి కేంద్రాలకు తరలించిన ధాన్యం తడిసిపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని పలు గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలు తడిసిముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరిధాన్యం రైతుల కళ్లెదుటే కొట్టుకుపోయింది. పలు గ్రామాల్లో మామిడి కాయలు నేలరాలాయి. తడిసిన దాన్యం కొనుగోలు చేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.



చేర్యాల(సిద్దిపేట): నేలపై పరిచినట్లు పడిన వడగండ్లు

కూలిన ఇంటి పై కప్పు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని బందారంలో ఇంటి పైకప్పు కూలింది. తాటోజు వెంకటాచారికి చెందిన ఇల్లు కొంత భాగం శిథిలావస్థకు చేరింది. దీంతో పక్కనున్న మరో గదిలో నివాసం ఉంటున్నారు. ఆదివారం, సోమవారం కురిసిన వర్షానికి ఇంటి పైకప్పు తడిసిపోయి ఒక్కసారిగా కూలిపోయింది. ఈ సమయంలో కుటుంబీకులు పక్క గదిలో ఉండటంతో ప్రమాదం తప్పింది.

తొగుట(దుబ్బాక): మండలంలోని పెద్ద మాసాన్‌పల్లిలో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలో వరితో పాటు మామిడి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.



సిద్దిపేటరూరల్: రాఘవాపూర్‌లో రాలిన ధాన్యం



బందారంలో వర్షానికి కూలిన ఇంటి పైకప్పు

సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వడగళ్ళ వర్షం కురిసింది. దీంతో వరితో పాటు, మామిడి, మిర్చి ఇతర కూరగాయల పంటలు సైతం దెబ్బతిన్నాయి.

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం



దుబ్బాక: కంటి పరీక్షల తీరును పరిశీలిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక మున్సిపాల పరిధిలోని ధర్మాజీపేటలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు బాలకృష్ణగౌడ్, స్వామి, కనకయ్య, కో–ఆప్షన్ మెంబర్ పెంటమ్మ, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు. అదే విధంగా ధర్మాజీపేట 8వ వార్డులో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ బాలకృష్ణగౌడ్‌తో కలిసి బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

గజ్వేల్: మండలంలోని చిన్న ఆరెపల్లిలో కంటి వెలు గు శిబిరాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదా సు శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌గౌడ్, సయ్యద్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని కొండాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పెద్ది కవితతో కలిసి ఎంపీపీ గజ్జెల సాయిలు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, ఉపసర్పంచ్ జిగిరి అమర్, మిరుదొడ్డి పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా, ఎంపీటీసీ లలిత, పీహెచ్‌సీ సీహెచ్ఓ లింగమూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు అమర్, రాజు, సిబ్బంది సుజాత, స్వప్న, రవి పాల్గొన్నారు.

సత్యసాయి సేవలు మరువలేనివి



భజనలు చేస్తున్న సంస్థ నాయకులు

హుస్నాబాద్: సత్యసాయి బాబా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 12వ ఆరాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భజనలు చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రజిత మాట్లాడుతూ.. సత్యసాయి పేరుతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. దేశ విదేశాల్లో సైతం సత్యసాయికి వేలాది మంది భక్తులు ఉన్నారని, ఆయన పేరుపై ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. అంతకుముందు 2వ వార్డులో బోదకాలు వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై తోట మహేశ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, బోజు రమ, స్ఫూర్తి అధ్యక్షుడు పందిల్ల శంకర్, కొండ లక్ష్మణ్, వైకుంఠం, శ్రీధర్‌రావు తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

సిద్దిపేటరూరల్: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ రోజు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గోపాల స్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. మేడే సందర్భంగా కార్మికులు అన్ని గ్రామాల్లో సీఐటీయూ జెండా ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్–వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొమురయ్య, మహేశ్, సీఐటీయూ జిల్లా నాయకులు అమ్ముల బాల్‌నర్సయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ధర్నాను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

దుబ్బాక: హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు. హమాలీ కార్మికుల సమస్యలపై ఈ నెల 29వ తేదీన సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా వాల్‌పోస్టర్‌ను సోమవారం దుబ్బాకలో ఆవిష్కరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భాస్కర్, హమాలీ కార్మికులు యాదిరెడ్డి, రాములు, మహిపాల్, బాబు, సాయినాథ్, రవి, శ్రీకాంత్, తదితరులున్నారు.

కొండపాక(గజ్వేల్): హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వెలికట్ట క్రాస్‌రోడ్డు వద్ద సోమవారం హమాలీ వర్కర్స్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య, హమాలీ వర్కర్స్ మండల అధ్యక్షుడు ఎర్రబోయిన కనుకయ్య, నాయకులు బర్మ యాదయ్య, కొమురయ్య, శ్రీనివాస్, పెరుగు ఐలయ్య పాల్గొన్నారు.

సారూ.. మమ్మల్ని రెగ్యులరైజ్ చేయండి

సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



పోస్ట్ కార్డులను చూపుతున్న కార్యదర్శులు



గజ్వేల్‌లో..

గజ్వేల్‌రూరల్: సీఎం సారూ.. మమల్ని రెగ్యులరైజ్ చేయండి.. విధుల్లోకి తీసుకునే ముందు ఇచ్చిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా తమను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్‌కు సోమవారం పోస్టుకార్డులను పంపించారు. ఈ సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఐవోసీ(ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్)లో గల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు అజారుద్దీన్, మహిళా అధ్యక్షురాలు సంధ్యలు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమపై దయచూపి రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మిస్కిన్, నరేశ్, సౌందర్య, నాగరాజు, వసంత, ప్రియదర్శిని, మల్లీశ్వరి, జ్యోతి, రామకృష్ణ, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: అర్హులైన తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ సోమవారం దుబ్బాక మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డుల ద్వారా పంపారు. తమను న్యాయపరంగా వెంటనే క్రమబద్ధీకరించాలని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పోస్టు కార్డులపై రాసి సీఎంకు విన్నవించారు. కార్యక్రమంలో కార్యదర్శులు పూర్ణచందర్, మల్లేశం, శ్రీనివాస్, కిషన్, శ్రావణ్, చంద్రం, శిరీశ్, శృతి, రమ్య, సంపత్ తదితరులు ఉన్నారు.

జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

దుబ్బాక: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించి ప్రభుత్వం అండగా నిలవాలని దౌల్తాబాద్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కోరుతూ.. సోమవారం సీఎం కేసీఆర్‌కు ఉత్తరాలు రాసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, నరేశ్, రవి, భరద్వాజ్, ప్రత్యూష, హంసకేతన్, గోపి, ప్రవీణ్, అర్జున్, ప్రవీణ్ తదితరులున్నారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): కార్యదర్శులకు క్రమబద్ధీకరించాలని కోరుతూ సోమవారం జగదేవ్‌పూర్ మండల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు రాసి పంపారు. కార్యక్రమంలో నాయకులు సత్యం, నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీని విజయవంతం చేయండి

చేర్యాల(సిద్దిపేట): నేడు జనగామ నియోజకవర్గ కేంద్రంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశానికి మండలంలోని గ్రామాల బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డిలతో కలిసి మాట్లాడుతూ.. మంగళవారం ఉదయం 8 గంటలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో జెండా ఎగరవేయాలన్నారు. అనంతరం ఆయా 10 గంటల వరకు కన్వెన్షన్ హాల్‌కు వచ్చి ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్‌రాజు, మండల కో–ఆప్షన్ సభ్యుడు నాజర్, పీఏసీఎస్ డైరెక్టర్ కమలాకర్, మల్లన్న ఆలయ డైరెక్టర్ గిరిధర్, మండల ప్రధాన కార్యదర్శి దాసు, యూత్ మండల అధ్యక్షుడు రాజేశ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.